VICTORY

విక్టరీ

# మంచిమాటలు



ఈశ్వర్

VICTORY

విక్టరీ

# మంచిమాటలు

శ్రీశ్రీశ్రీ విద్యా ప్రకాశానందగిరి స్వాములవారి శిష్యులు

ఈశ్వరస్వామి

శ్రీకాళహస్తి : సెల్ : 9948023503

ఇమ్మడిశెట్టి అక్కేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్

26-27-77, బాటా షోరూమ్ ఎదురు, గాంధీనగర్,

విజయవాడ -520 003, ఫోన్ : 2444156

© Immadisetty Akkeswara Rao
Charitable Trust, Vijayawada.

1st Edition : 2010
2nd Edition : 2011
3rd Edition : 2012

**Price :**

***Sole Distributors :***

**Sai Venkateswara Book Depot**
# 26-27-77, Opp.Bata Showroom
Gandhinagar, Vijayawada - 520003.
Ph : (0866) 2570192.

**Sai Venkateswara Book Depot**
Plot No.3, 103, # 2-4-1085,
Sai Lakshmi Niketan,
Opp. St. of Rama Krishna Hospital,
Kachiguda,NimboliAdda,HYDERABAD-27.
Ph : (040)65528228, Fax. 24745257,
Cell : 9346771314.

***Published by : Sri Venkateswara Book Depot, Vijayawada***

We have made many efforts to present this book without errors. But some errors might have crept in. We do not take any legal responsibility for such errors and omissions. If you bring them to our notice we shall correct them in our next edition. All disputes are subject to Vijayawada Jurisdiction only.

# పునః సూక్తి

ఇదమంధం తమః కృత్స్నంజాయేత భువన త్రయం

యది శబ్దాహ్వయం జ్యోతిరా సంసారం నదీప్యతే - **దండి**

శబ్దం అనే జ్యోతి లేకపోతే మూడు ప్రపంచాలు అంధకార బంధురంగా ఉండేవని దండ్యాచార్యుని వచనం. మూడు లోకాలు శబ్దంతోటే నడుస్తున్నాయి. అలాంటి శబ్దమేవాక్కు. అదే మాట. అయితే ఆమాట మంచిమాటయితే సూక్తి అవుతుంది. మనప్రాచీన వాఙ్మయా ధారాలైన వేద పురాణ ఇతిహాసాలలో సూక్తులకు కొదవలేదు. అసలు ధర్మార్థకామమోక్షాలనే చతుర్విధ ఫలపురుషార్థ సిద్ధి సమాస్తానికి మన ప్రాచీన వాఙ్మయమే మూలం కదా !

ప్రాచీన భారతీయ వేద పురాణ ఇతిహాస ధారను అంతటిని గ్రహించటానికి, మనన పఠనాలు చేసుకొనటానికి సామాన్యులకు అంతగా అవకాశం దొరకక పోవచ్చు. అందుకు సాంసారిక ఈతి బాధలు, సమయాభావము, మొదలైన ఎన్నో కారణాలు ఉండవచ్చు. అందుకే సామాన్యుల కోసం ఈ మహాధార అనుశ్రుతంగా రావాలంటే ఏదోఒక వాహికఅవసరం. ఆ వాహిక మహాపురుషుల వాక్కుల ద్వారా మనకు లభిస్తున్నది. ఇలాంటి మహాపురుషులలో స్వామి శ్రీ ఈశ్వర్ గారు ఒకరు. వారు అనేక సందర్భాలలో తమ

ముఖంనుండి వెలువడిన ఎన్నో ఉపదేశాలలోని మంచిమాటలను కొన్నింటిని జిజ్ఞాసువులు గ్రంథస్థం చేశారు. శ్రీ స్వామివారి ఆ మంచి మాటలు లేక సూక్తుల సమాహారమే ఈ పుస్తకం. ఇలాంటి పుస్తకాలు మన తెలుగు భాషలో చాలా కొద్దిగానే ఉన్నాయి. ఆ కొరతను తీర్చటానికా అన్నట్లుగా శ్రీ స్వామివారు ఈ గ్రంథాన్ని సంకలితం చేయించటం ఎంతో సంతోషాన్ని కలిగిస్తున్నది.

ఇందులోని అనేక సూక్తులు చాలా ఉపదేశయుతంగా ఉండటమే కాదు. సందర్భోచితంగా కూడా ఉన్నాయి. ఒకటి చూడండి “కోరికలనే లగేజి తగ్గించు/శాంతి అనే రైలులో సుఖంగా ప్రయాణించు.” (Less Luggage more comfort) అనేది రైలు ప్రయాణానికే కాదు జీవన ప్రయాణానికి కూడా ముఖ్యమే కదా ! ఇలాంటి సూక్తులు ఇంకా ఎన్నింటినో ఇందులో శ్రీ ఈశ్వర్‌గారు సమకూర్చారు. ఇలాంటి ఉత్తమ గ్రంథం, సూక్తిరత్నాకరాన్ని ప్రకటించటానికి మాకు అవకాశం ఇచ్చిన స్వామివారికి అనేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము.

ఇలాంటి అనేక మంచి పుస్తకాలు ప్రకటించటానికి అర్ధ అంగ బలాలను సమకూర్చు కొనటానికి శ్రీస్వామివారి ఆశీస్సుల కొరకు అర్ధిస్తూ .....

అనేక నమస్కారములతో

**ఐ. రామకుమార్**

విక్టరీ పబ్లిషర్స్

# మంచి మాటలు

1. భోగభాగ్యములు లేవని – చింతించకు
   దరిద్రబాధలు లేవని – సంతోషించు

2. తల ఉన్న వాడికి – తలనొప్పి సహజం
   సంపదలు ఉన్నవాడికి – సమస్యలూ సహజం

3. మితిమీరిన ఆశలు – మతి చెడిన ఊహలు
   మనిషికి గతి లేకుండ – చేస్తాయి

4. మరచిపోలేని మంచిపని – ఒక్కటైనా చేయుము
   మానవత్వానికి మాధుర్యాన్ని – చేకూర్చుము

5. సవాలక్ష సంపదలు ఉన్నా – శాంతి లేకున్న సమస్తం సున్న

6. తృప్తి గల వానికి – కొంచెమున్నా భాగ్యమే
   తృప్తి లేని వానికి – ఎంతున్నా దౌర్భాగ్యమే

7. దురదృష్టమని – దిగజారిపోకు
   అదృష్టముపై – ఆశ వదులుకోకు

8. కొంపలు ముంచే – కోపాన్ని దరిచేర్చవద్దు
   కోపానికి – బానిస కావద్దు
   కోపాన్ని నీ బానిసగ మార్చుకొనుట మరువవద్దు
   కోపమా! కాస్త – అద్దము చూసుకో

## మంచిమాటలు

9. నింద నిజమైతే – సరి దిద్దుకో
లేకుంటే – నవ్వి ఊరుకో

10. దీర్ఘ జీవితం కన్నా – దివ్య జీవితం మిన్న

11. తేలు కుట్టిందని – చింతించకు
పాము కరవనందుకు – సంతోషించు

12. ఉన్నదానిలో కొంత – దానధర్మాలకు కేటాయించు
అదియే నీకు మరు – జన్మకు ఉపకరించు

13. ఉపకారం చేయలేకపోయినా – అపకారం తలపెట్టకు

14. భారమంతా భగవంతునిదే – అనే భావన మంచిదే
ప్రయత్న లోపం చేసి – సోమరితనానికి చోటివ్వకు

15. కోటాను కోట్ల – నీ ధనరాసులను చూచి
మురిసిపోవద్దు – విర్రవీగవద్దు ఎన్ని కోట్లున్నా
ఊపిరి పోగానే – ఊరి బయట పారేస్తారని మరువవద్దు

16. నోరుందని – చెడు వాగి
నోటికి – కంపు అంటించుకోకు
నోరు జారవద్దు – మంచిమాటలు మరవవద్దు

## మంచిమాటలు

17. దేవుని పూజించు - ప్రాణులకు సహకరించు
పూజలతో పనిపూర్తి - అయినదని భావించకు
పరోపకారమే - పరమాత్మ పూజగ భావించు

18. మతం కన్నా మానవత్వం మిన్న - మానవత్వం లేని
మతం సున్న. మతపిచ్చి, కులపిచ్చి, ప్రాంతీయ పిచ్చితో
- మానవత్వానికి మలినం అంటించవద్దు.

19. అసూయను - పెంచి పోషించకు
ప్రేమను - త్రుంచి పారేయకు
అసూయ - అనే అంటువ్యాధికి
ప్రేమే దివ్యౌషధమని మరువకు

20. ఆశ అధికమైతే - అగచాట్లు ఎక్కువ
ఆశ లేని వానికే - ఆనందం ఎక్కువ

21. చింతలు మానవుని - చిత్రవధ చేస్తాయి
చింతలు లేనివాడు - సంతలో కూడ నిద్రపోగలడు
చింతలతో - చింతించు వాడు
A.C గదిలో కూడా - నిద్రమాత్ర లేనిదే నిద్రపోలేడు

## మంచిమాటలు

22. నీవు మరణించినా – ప్రజల హృదయాలలో జీవించాలని భావించు నీవు జీవించినా – ప్రజల హృదయాలలో మరణించ రాదని గ్రహించు నీ చావుకు ప్రజలు – ఎదురు చూడకుండా ప్రవర్తించు

23. మనిషన్నాక – మర్యాదుండాలి
అది లేకపోతే – పశువై యుండాలి

24. మనస్సును – గాయ పరచవద్దు
మనిషికి – చేటు తేవద్దు

25. అనైతికంగ – ప్రవర్తించకు
నైతికంగ – పతనమవ్వకు

26. కక్షను – కొనసాగించకు
కరుణను – వదులుకోకు

27. నమస్కారం – సంస్కారానికి చిహ్నం
సంస్కారం లేని వ్యక్తి – నమస్కారం చేయలేడు

28. లక్షాధికారికి – చాలదను బాధ
భిక్షాధికారికి – ఆకలి బాధ
ఆకలి బాధను – ఎవరైనా తీర్చవచ్చును
ఎంత ఉన్నా చాలదను బాధ – ఎవరు తీర్చలేని వ్యధ

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Manchimatalu**

* * *